COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 29 జూన్, 2023.

# రైతులు, ఇతర పేదలపై భారం మోపే కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను రాష్ట్రప్రభుత్వం తిరస్కరించాలి

**– సిపిఐ(ఎం) డిమాండ్**

అదనపు రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించరాదని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. రైతులపై పెనుభారంగా మారే షరతులను తిరస్కరించాలని కోరుతున్నది.

కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 7 వేల కోట్లు అదనపు రుణం మంజూరు చేయాలంటే తాను ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలని షరతులు పెట్టింది. ఈ షరతుల వలన ఇప్పటి వరకు ఉచిత, రాయితీ విద్యుత్‌ను పొందుతున్న రైతులు, ఇతర పేదలు విద్యుత్ బిల్లులను ముందుగానే చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించిన ప్రతి సారీ ప్రభుత్వానికి సబ్సిడీ కోసం నివేదించాలి. ఆ తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం వారి అకౌంట్‌లకు నగదు జమ చేస్తుంది. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక కుంగిపోతున్న రైతులు ఈ విద్యుత్ చార్జీలను భరించలేరు. నేటి సంక్షోభ పరిస్థితుల్లో రైతులకు, పేదలకు తగిన సహాయం చేసి ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై భారాలు వేయడం గర్హనీయం. ఇది క్రమంగా సబ్సిడీలను ఎత్తివేయడానికి చేస్తున్న కుట్ర తప్ప మరొకటి కాదు.

కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల ప్రయత్నాలను వ్యతిరేకించాలని రాష్ట్రప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ఉచిత, రాయితీ విద్యుత్ విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి